విశాలాంధ్ర అనంతపురం

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 15, ఆగస్టు 2024

క్రీడాకారులు దేశ ఖ్యాతిని ఇనుమడింపచేయాలి

సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

విశాలాంధ్ర, అనంతపురం.. క్రీడాకారులు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకుని దేశఖ్యాతిని ఇనుమడింప చేయాలని కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. అనంతపురం నగరం బుడ్డప్ప నగర్‌లోని రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ సింథటిక్ బాస్కెట్‌బాల్ కోర్టును బుధ వారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి, శరీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఆటలు చాలా ముఖ్యమని అలాగే భారత్ బాస్కెట్ బాల్ టీంలో అనంతపురం నగరానికి చెందిన కే.ద్వారకనాథ్ రెడ్డి ఎంపికై వివిధ దేశాలలో భారత్ బాస్కెట్‌బాల్ పాల్గొనడం జరిగిం దని, ఇలా విద్యార్థిని విద్యార్థులు దేశం కోసం, మీ భవిష్యత్తు తమ వంతు కృషి చేయాలని చెప్పారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్ మాట్లా డుతూ.. రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్‌లో సింథ టిక్ బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇలాంటివి అనంతపురం నగరంలో ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలామంది క్రీడాకారులు జిల్లాస్థాయిలో, రాష్ట్ర, జాతీయస్థాయిలో స్థాయిలో మన నగరం నుండి పాల్గొనుటకు దోహదపడతా యని తెలిపారు. కార్యక్రమంలో డిఎస్‌డిఓ షఫీ, అనంతపురం నగర మున్సిపల్ కమిషనర్ మూర్తి, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ నరేంద్ర చౌదరి, రాజేంద్ర మున్సిపల్ హై స్కూల్ హెచ్‌ఎం. కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

మంత్రి పయ్యావుల కేశవ్‌చే జాతీయ పతాకావిష్కరణ

విశాలాంధ్ర, అనంతపురం : ఆగస్టు 15వ తేదీన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో గురువారం ఉదయం 09:02 గంటలకు నిర్వహించ నున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఉదయం 8:40 గంటలకు అధికారులు, అనధికారులు హాజరవుతా రన్నారు. అనంతరం 8:45 గంటలకు ఎస్పీ రావడం పరేడ్ బృందంచే 'జనరల్ సెల్యూట్' సమర్పణ ఉంటుం దన్నారు. 8:50 గంటలకు కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్, అనంతపురం వారు విచ్చేయుట మరియు పరేడ్ బృందంచే 'జనరల్ సెల్యూట్' సమర్పణ నిర్వహిస్తారన్నారు. ఉదయం 8:58 గంటలకు గౌరవ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ విచ్చేస్తారన్నారు. ఉదయం 09:02 గంటలకు గౌరవ మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని తెలిపారు. అనంతరం మంత్రికి పరేడ్ కమాండర్‌చే 'రాష్ట్రీయ సెల్యూట్' సమర్పణ చేయను న్నారన్నారు. 09:05 గంటలకు మంత్రివర్యులచే పరేడ్ సందర్శన, 9:15 గంటలకు పరేడ్ బృందంచే 'మార్చ్‌ఫాస్ట్', 9:20 గంటలకు గౌరవ మంత్రి వారి ప్రసంగము, 9:50 గంటలకు వేదిక ముందు నుంచి పరేడ్ బృందం నిష్క్రమణ, 10:00 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, 10:15 గంటలకు సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ, 10:40 గంటలకు విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాల ప్రదానం, 11:40 గంటలకు స్టాల్స్‌ను సందర్శించుట, మధ్యాహ్నం 12 గంటలకు కార్యక్రమ ముగింపు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతిఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.

వేడుకల విజయవంతానికి సమిష్టిగా కృషి చేద్దాం : ఎస్పీ

విశాలాంధ్ర అనంతపురం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సమష్టి కృషితో విజయవంతం చేద్దామని ఎస్పీ మురళీకృష్ణ కోరారు. అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో ఆగస్టు 15న ఘనంగా జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు "రియల్ టైం ఫుల్ డ్రెస్ పరేడ్ రిహార్సల్స్'ను పరిశీలించిన ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ముందుగా గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఎగుర వేశారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి సాయుధ పోలీసు బలగాల పరేడ్‌ను పరిశీలించారు. అనంతరం... పంద్రాగస్టు రోజున జాతీయ పతాక ఆవిష్కరణ, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత మరియు సౌకర్యాలను సమీక్షించారు. పటిష్ట బందోబస్తు, ఏర్పాట్లతో ఎటువంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన భద్రత చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీప్రతి ఒక్కరినీ డిఎఫ్ ద్వారా తనిఖీ చేసి పంపాలని. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రారంభం నుండి ముగిసే వరకు జరుగు అన్ని అంశాలను పరిశీలించిన ఎస్పీ వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని సూచనలు... అనంతరం పోలీసు జాగిలాల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఆర్ విజయ భాస్కర్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, ఆర్‌ఐలు రాముడు, మధు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి

- ప్రజాదర్బార్‌లో ఆర్థికశాఖ మంత్రి

విశాలాంధ్ర, అనంతపురం : రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం అనంతపురం ఆర్.అండ్.బి అతిథి గృహంలో "ప్రజా దర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. తక్షణమే సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డీపీఓ ప్రభాకర్‌రావు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎమ్‌ఐపి పీడీ రఘునాథరెడ్డి, ఏడీ ఫిరోజ్ ఖాన్ పాల్గొన్నారు.

ఉపాధి కల్పించే పరిశ్రమలు నెలకొల్పండి

-ఎమ్మెల్యే పరిటాల సునీతకు రాప్తాడు ప్రజల విజ్ఞప్తి

విశాలాంధ్ర,రాప్తాడు: అనంతపురం నగరా నికి అతి సమీపంలో ఉన్న రాప్తాడు ప్రాంతంలో మహిళలకు, యువతకు ఉపాధి కల్పించే విధంగా పరిశ్రమలు తీసుకునిరావా లని ఎమ్మెల్యే పరిటాల సునీతకు ప్రజలు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఆన్ లైన్‌లో పేర్లు మార్చారని, రెడ్ మార్క్ వేశారని, తమ పేరు మీద ఆన్‌లైన్ చేయకుండా వేధిస్తున్నారని, మా భూములు మరొకరి పేరు మీదుగా రికార్డులు మార్చారని ఇలాంటి ఫిర్యాదులు ఇచ్చారు. అలాగే అర్హత ఉన్నా పింఛన్లు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గతంలో మీరు జాకీ పరిశ్రమను తీసుకొచ్చారని.. కానీ ఆ తర్వాత అది మరో ప్రాంతానికి పోయిందన్నారు. ఎదల భూములు కాజేయడం, రికార్డులు మార్చడం వంటి వాటితో ఐదేళ్ల పాలన సాగిందని, అధికారులు అసలైన హక్కుదారు లకు భూములు దక్కే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. ప్రజల విషయంలో రాజకీయాలు ఉండవని.. పార్టీలకతీతంగా ఎవరు ఏ సమస్యతో వచ్చినా పరిష్కరించాలని సునీత సూచించారు. తహశీల్దార్ పి.విజయకుమారి, ఎంపీడీఓ సాల్మన్, మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ, కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓఎస్‌డి వీసీగా ఆచార్య దేవన్న బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర, జెఎన్‌టీయూఏ : జేఎన్‌టీ యూఏ ఇన్‌చార్జ్ ఉప కులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు ఆదేశాల మేరకు ఓఎస్‌డి వీసీగా ఆచార్య ఎస్.దేవన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ... ఇంచార్జ్ ఉప కులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య తనపై నమ్మకం ఉంచి అప్ప గించిన బాధ్యతను సక్రమంగా నిర్వహి స్తానని తెలిపారు. విశ్వవిద్యా లయం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తా మని తెలిపారు. కార్యక్రమంలో ఆచార్య చంద్రశేఖర్, ఆచార్య జి.వి. సుబ్బారెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల బస్సుల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర,తాడిపత్రి : పట్టణంలోని అశోక్ పిల్లర్ వద్ద బుధవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీని వాసులు పద్మావాణి పాఠ శాల బస్సును ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్సుకు సంబంధించిన సర్టిఫి కెట్లు, డ్రైవర్ లైసెన్సులు పరిశీలిం చారు. బస్సు లో పరిమితికి మించి విద్యా ర్థులను తీసుకువెళ్ల రాద న్నారు. ప్రైవేటు పాఠశా లల బస్సుకు సంబంధిం చిన ఇన్సూరెన్స్, ఆర్సీ, పొల్యూషన్ సర్టిఫికెట్, ఫిట్నెస్, ట్యాక్స్ తదితర అన్ని సర్టిఫికెట్లు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. బస్సు డ్రైవర్ లైసెన్సు లేనిది బస్సు నడపరాదన్నాడు. విద్యార్థులను ఎక్కించుకొని ప్రయాణం చేసే సమయంలో నిర్లక్ష్యంగా, అతివేగంతో నడపరాదన్నారు. మలుపులు ఉన్నచోట జాగ్రత్తలు పాటించాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

– మంత్రికి ఎస్‌టీయూ నేతల వినతి

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ : రాష్ట్రంలోని మిగులు ఉపాధ్యాయులు ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో సర్దుబాటు 117 జీవోను తక్షణమే రద్దు చేయాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, డైరెక్టర్ ఎస్‌టీయూ జిల్లా ప్రధాన ఎస్ రామాంజనేయులు డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలలో గత ఆరు సంవత్సరాల నుండి ఎటువంటి ప్రమోషన్స్ చేపట్టకుండా.. ఇతర మేనేజ్మెంట్ ఉపాధ్యాయులతో పోల్చినప్పుడు మున్సిపల్ ఉపాధ్యాయులు జూనియర్స్‌గా ఇతర మేనేజ్మెంట్ ఉపాధ్యాయులతో పోల్చినప్పుడు మున్సిపల్ ఉపాధ్యాయులు జూనియర్స్‌గా పరిగణించారన్నారు. సర్దుబాటు ప్రక్రియ అయా మేనేజ్మెంట్ వారిగా చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎస్.ఓబులేసు, సి.నాగేంద్ర, జి.యుగేందర్, ఏపీ మున్సిపల్ పీడీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కే.శ్రీనివాసులు, శ్రీదేవి, లోకయ్య, పీఎం రవీంద్ర తిరుపాల్ నాయక్, విరుపాక్షగౌడ్, రాజన్న పాల్గొన్నారు.

స్మశానానికి హద్దులు ఏర్పాటు చేయండి

ఎమ్మెల్యే పరిటాల సునీతకు నాయకుల వినతి

విశాలాంధ్ర,రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు గ్రామంలో ఉన్న స్మశాన వాటిక భూమిని కొలతలు వేయించి హద్దులు ఏర్పాటు చేయించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతను రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, కన్వీనర్ పంపు కొండప్ప కోరారు. ఈమేరకు రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఆమెకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో జనాభా ఎక్కువగా ఉందని, ఎవరైనా మృతి చెందినప్పుడు మృతదేహాలను పూడ్చడానికి స్థలంలేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఉన్న మేరకు స్మశాన వాటిక స్థలానికి హద్దులు ఏర్పాటు చేయించి చుట్టూ కంచె వేయించాలని కోరారు.

రేషన్ బియ్యం పట్టివేత..

విశాలాంధ్ర, హిరేహాల్: మండల పరిధిలోని సోమలాపురం గ్రామ శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యంను ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి బుధవారం పట్టుకుని సీజ్ చేశారు. మండలంలోని మడేనహల్లి గ్రామానికి చెందిన ఓబన్న, బొమ్మదేవరపల్లి గ్రామానికి చెందిన సురేష్లు ఇద్దరు కలిసి సోమలాపురం, చెరలోపల్లి, నాగలాపురం చుట్టుపక్కల గ్రామాలలో రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా కర్ణాటక రాష్ట్రం లోని చలికెర పట్టణానికి తరలిస్తున్నారని సమాచారం రావడంతో సోమలా పురం చెక్ పోస్ట్ వద్ద తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని వాహనాన్ని సీజ్ చేశారు. నిందితులు ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

టీబీ డ్యాం గేటు కొట్టుకుపోవడం దురదృష్టకరం

- నీటి వృథా అరికట్టి రైతులకు న్యాయం చేయండి

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర, ఉరవకొండ : తుంగభద్ర రిజర్వాయర్‌కు చెందిన 19వ గేటు శనివారం అర్ధరాత్రి కొట్టుకుపోయి నీరంతా వృథాగా నదిలో కలిసిపోతుందని యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి నీటి వృథాను అరికట్టి హెచ్‌ఎల్‌సి ఆయికట్టు రైతులకు న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వై. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఉరవకొండలో విలేకరులతో మాట్లాడుతూ డ్యామ్ గేటు కొట్టుకుపోవడంతో ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో లక్షల ఎకరాలలో సాగు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. తుంగభద్ర డ్యాం బోర్డు నిర్వాహణ లోపం వల్ల ఈ దురదృష్టకర సంఘటన జరిగిందన్నారు. నిత్యం కరువు కాటకాలు గురవుతున్న అనంతపురం జిల్లా రైతులకు తుంగభద్ర డ్యాం జీవనాడుగా ఉంటూ వస్తుందన్నారు. ఈ సంవత్సరం జూన్, జూలైలో మంచి వర్షాలు రావడంతో తుంగభద్ర డ్యాంకు భారీగా వరద నీరు వచ్చి చేరిందని దీనివల్ల పెద్ద ఎత్తున ఆయకట్టు రైతులు ఆనందంతో నారులు పోసుకొని సాగునీటి కోసం ఎదురుచూస్తున్న తరుణంలో ఈ సంఘటన జరగడంతో రైతులలో తీవ్ర నిరాశ నెలకొన్నదన్నారు. గేటు కొట్టుకుపోయి దాదాపు 60 టీఎంసీల నీరు వృధాగా పోవడం అత్యంత బాధాకరమైన విషయం అన్నారు. నీటి వృథా అరికట్టడానికి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలన్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో హంద్రీనీవా కాలువ నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని రైతులకు అందించాలన్నారు. ఈ సంవత్సరం అదనంగా నీటిని తీసుకురావడానికి జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద ప్రభుత్వం ఇస్తానని చెప్పిన రూ.20వేలు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలన్నారు.

నేడు కామ్రేడ్ పెద్దకోట్ల నారాయణస్వామి 34 వర్ధంతి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర , యాడికి : సాధారణ చేనేత కుటుంబంలో జన్మించి భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని నిరుపేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన కామ్రేడ్ పెద్దకో నారాయణ స్వామి 34వ వర్ధంతి సభను గురువారం విజయవంతం చేయాలని పార్టీ నాయకులు కోరారు. పార్టీ పిలుపు అందుకొని పేదల పక్షాన నిలబడి రైతుల సమస్యలు, వ్యవసాయ కార్మికుల సమస్యలు, చేనేత కార్మికుల సమస్యల ను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవడంలో వీ.కే .ఆదినారాయణ రెడ్డి, పి.వెంగమ నాయుడు పుల్లారెడ్డి, అశ్వర్థ నారాయణ రెడ్డిలతో కలసి ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారని తెలిపారు. ఆయన గతించిన తరువాత ఆయన పేరు మీద నారాయణస్వామి కాలనీగా వీకే వెంకట్రామిరెడ్డి ప్రతిపాదించగా పార్టీ నిర్ణయం మేరకు నారాయణస్వామి కాలనీగా నామకరణం చేశారు నారాయణస్వామి కాలనీలో వర్ధంతి సభ జరుగుతుందని చేనేత కార్మికులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొడదాం..

విశాలాంధ్ర, జెఎన్‌టీయూఏ : నిరంతర పర్యవేక్షణతో ర్యాగింగ్ భూతాన్ని తరిమికొడదామని ఏఎస్‌ఐ గజేంద్ర, కళాశాల ప్రిన్సిపల్ యువరాజ్ పేర్కొన్నారు. బుధవారం మినిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్ కమిటీ మీటింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ.. చదువుల తల్లి నిలయంలో అన్నదమ్ముల వలె విద్య వికాసం ప్రగతివైపు అడుగులు వేయాలి కానీ.. ర్యాగింగ్‌కు పాల్పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ డి.తులసి రామ్‌నాయుడు, విభాగాధిపతులు అధ్యాప కులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం..



విశాలాంధ్ర, గుత్తి: కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం పెద్ద నెలటూర్ గ్రామానికి చెందిన ఎస్తరమ్మ అనే మహిళ మానసిక స్థితి సరిగ్గా లేక పోవడం వల్ల అదృశ్యమైనట్లు బుధవారం కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె ఆగస్టు 9న గుత్తి శాల చర్చ్‌కు ప్రార్థన నిమిత్తం వచ్చి తిరిగి మరల తన స్వగ్రామానికి వెళ్లలేదని, ఎక్కడికో వెళ్లిపోయిందని కుటుంబ సభ్యులు ఫిర్యాదుమేరకు గుత్తి పోలీస్‌స్టేషన్లో పోలీసులు కేసు నమోదు చేశారు. ఫొటోలోని మహిళను ఎవరైనా గుర్తిస్తే 9346010582, 9346917082కు సమాచారం అందించాలన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుల కృషి మరవలేనిది...

విశాలాంధ్ర, యాడికి : స్వాతంత్ర్యం సమరయోధుల కృషి మరవలేనిదని విశాలాక్షి ఖాదీ సంస్థ అధినేత గుండా నారాయణస్వామి అన్నారు. 78 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం పెద్దవడుగూరు మండలం స్వాతంత్ర సమరయోధులైన వై.శరభా రెడ్డి, వెంకమ్మ దంపతుల కుమారుడు వై.సూర్యనారాయణ రెడ్డి(90)ని విశాలాక్షి ఖాదీ సిల్క్ గ్రామీణ సంస్థ అధ్యక్షులు గుండా నారాయణ స్వామి ఆద్వర్యంలో ఖాదీ మాల, ఖాదీ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నారాయణస్వామి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన వారిని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేశభక్తిని చాటాలన్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు సూర్యనారాయణ మాట్లాడుతూ మా నాన్న ఖాదీ దుస్తులు మాత్రమే దరించేవారని, నేనుకూడా ఖాదీ దుస్తులు మాత్రమే వాడుతున్నానన్నారు, మహాత్మాగాంధీతో స్వాతంత్ర సంగ్రామంలో కలిసి తిరిగానని, మా స్వగృహానికి విచ్చేసి మా ఆతిథ్యాన్ని కూడా గాంధీ స్వీకరించారని ఆనాటి విషయాలను తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శ్రీరామ గ్రూప్స్ అధినేత రామిరెడ్డి, మురళి, కుండా లక్ష్మీనారాయణ, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో విభజన స్మృతి దినం

విశాలాంధ్ర, అనంతపురం : ఉపకులపతి ఆచార్య ఎస్.ఎ. కోరి మార్గదర్శకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆగస్టు 14న 'విభజన స్మృతి దినాన్ని నిర్వహించింది. 2021లో ప్రధానమంత్రిచే ప్రకటించబడిన ఈ రోజు, 1947లో భారతదేశ విభజన సమయంలో జరిగిన భయానక పరిస్థితులను గుర్తు చేస్తుంది. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ పంకజ్ కుమార్, విభజన మన చరిత్రలో అత్యంత విషాదకరమైన అధ్యాయాలలో ఒకటిగా నిలుస్తుం దని, ఇది భూమి విభజన మాత్రమే కాకుండా లెక్కలేనన్ని జీవితాలు, కుటుంబాలు, సంఘాలను చీల్చివేసిందని గుర్తు చేశారు. ఈ ఒక విపత్తు లక్షల మందిని స్థానభ్రంశం చేసిందని, ఇది మానవ మనుగడలో అతిపెద్ద వలసలలో ఒకటని పేర్కొన్నారు. సహనం, సామరస్యం మరియు సహజీవనం పట్ల మనం నిబద్ధతను చాటుకోవాలని డా.పంకజ్ కుమార్ పునరుద్ఘాటిం చారు. చరిత్రలో ఇటువంటి ఘటనల నుండి ఎన్నో నేర్చుకుంటామని, అలాంటి విషాదాలు ఎప్పుడూ పునరావృతం కాని భవిష్యత్తును నిర్మించాలని ప్రతిజ్ఞ చేయించారు. స్మృతి దినంలో భాగంగా వర్సిటీ రంగ మండపంలో "విభజన: ఒక విషాదం" అనే అంశంపై నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రదర్శించిన నాటకం అధ్యాపకులు విద్యార్థులను భావోద్వేగానికి గురి చేసింది. విభజన సమయంలో నష్టపోయిన, మరణించిన వారి జ్ఞాపకార్థం వర్సిటీ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. డీన్, ప్రొఫెసర్ సి.షీలారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటిపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై చర్యలు తీసుకోండి

ఎస్పీకి తెలుగుయువత నాయకుల ఫిర్యాదు

విశాలాంధ్ర, అనంతపురం .. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై గత కొన్ని రోజులు కొందరు వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహతో పాటు ఎస్సీ సెల్ నాయకులు జిల్లా ఎస్పీ మురళీ కృష్ణని కలిశారు. ఎమ్మెల్యే బంధువుల పేరుతో రేషన్ బియ్యం విక్రయించే వారిని, కోళ్ల వ్యాపారం చేసే వారిని బెదిరించినట్లు ఆడియోలతో దుష్ప్రచారం చేస్తున్నారని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సంఘటనలతో ఎమ్మెల్యేకు గానీ, వారి బంధువులకు గానీ ఎలాంటి సంబంధం లేదని అయినప్పటికీ సోషియల్ మీడియాలో ఈ ఆడియోలకు ఎమ్మెల్యే పేరు జోడించి విష ప్రచారం చేస్తున్నారన్నారు.

వరుసగా ఇలాంటి వాటిని వదలుతున్నారని.. ఇందుకు కారణమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీకి విజ్ఞప్తి చేశారు. దీనిపై వెంటనే స్పందించిన ఎస్పీ మురళీ కృష్ణ డీఎస్పీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ ఫిర్యాదుపై వెంటనే దర్యాప్తు చేసి..ఇలాంటి ప్రచారం చేస్తున్నది ఎవరన్నది గుర్తించాలన్నారు. వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలన్నారు. తెలుగు యువత అధికార ప్రతినిధి లక్ష్మీ నరసింహ మాట్లాడుతూ ఎంత మంది ఎన్ని కుట్రలు చేసినా.. ఎమ్మెల్యేగా దగ్గుపాటి మంచి విజయం సాధించారన్నారు. దీనిని జీర్ణించుకోలేక ఆయన్ని ప్రజల్లోనూ, పార్టీ ముందు చెడ్డ పేరు తీసుకొచ్చే విధంగా సోషియల్ మీడియాలో ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. మేము కూడా దీనికి తగిన విధంగా స్పందించే వారమని కానీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆపారన్నారు. ఏదైనా సరే చట్టపరంగానే ముందుకెళ్దామని ఎమ్మెల్యే సూచించా రన్నారు. మరోసారి ఇలాంటి సంఘటనలకు పాల్పడితే.. ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎస్పీకి ఫిర్యాదు చేసిన వారిలో సాకే లక్ష్మి నరసింహ స్వామితో పాటు తెలుగుయువత నాయకులు నాగార్జున, నారాయణ స్వామి, గోపాల్, శ్రీకాంత్, శివ పాల్గొన్నారు.

పంట నమోదు తప్పక చేయించుకోవాలి....

విశాలాంధ్ర, తాడిపత్రి: ప్రతి ఉద్యానవన రైతు ఈ క్రాఫ్ ద్వారా పంట నమోదు చేయించుకోవాలని ఉద్యానవన శాఖ అధికారి ఎస్. ఉమాదేవి సూచించారు. బుధవారం పట్టణంలోని ఉద్యానవన శాఖ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాడిపత్రి మండలంకు దాదాపు 4,420 ఎకరాలు, పెద్ద పప్పూరు 9,100 ఎకరాలు, యాడికి 5,500 ఎకరాల్లో రైతులు ఉద్యానవన పంటలు సాగు చేస్తున్నారన్నారు. భూమికి సంబంధించిన పట్టా పాసు బుక్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను గ్రామ ఉద్యాన సహాయకులు, గ్రామ వ్యవసాయ సహాయకులను అందజేసి తమ పంటల వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

ఈ పంటల నమోదు వల్ల ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు అందించే సబ్సిడీలు, ఆదాయ సర్టిఫికెట్లు మరి ఇతర సేవలు పొందవచ్చని తెలిపారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 15, ఆగస్టు 2024

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలి

- విరివిగా మొక్కలు నాటాలి
- ప్రముఖ పర్యావరణ వేత్త, రాజయోగి భాస్కర్ నాయుడు

విశాలాంధ్ర-బ్యూరో శ్రీ సత్యసాయి : శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు అప్పన్న గారి రామప్ప మెమోరియల్ సత్యసాయి జూనియర్ కాలేజ్‌లో విద్యార్థులకు ప్రిన్సిపల్ జ్యోతిర్లత ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ విశిష్టత అన్న అంశంపై ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ పర్యావరణవేత్త రాజయోగి భాస్కరనాయుడు మాట్లాడుతూ దేశంలోని రెండవ కరువు జిల్లాలో పర్యావరణ ప్రాముఖ్యత ఎంతగానో ఉందని మీరు జీవించబోయే ఈ ప్రాంతాన్ని ప్రకృతి లేని ఎడారి ప్రాంతంగా చూడలేరన్నారు. అందుకోసం నేను ఒక్కడినే ప్రయత్నిస్తే సరిపోదని ఈ భూమి మీద ఈ ప్రాంతంలో మా కంటే ఎక్కువ కాలం మీరే నివసిస్తారు కనుక సమస్త జీవరాసులకు ఆహారం ఆక్సిజన్ నీరు ఎకో సిస్టం చేయడమే కాకుండా భూమిని కాపాడుతూ టెంపరేచర్ బ్యాలెన్స్ చేసే మహత్తరమైన శక్తి గల ప్రకృతిని పెంచి పోషించుకోవడంలో శ్రద్ధ చూపాలని కోరారు. ప్రతి విద్యార్థి ఉన్న చెట్లను నరకకుండా చూసుకోవడంతో పాటు ప్రతి సందర్భంలోనూ జన్మదినం తదితర అన్ని సందర్భాలలో మొక్కలు నాటే కార్యక్రమం విరివిగా చేపట్టాలని, అమ్మ కోసం, నాన్న కోసం మొక్కలు నాటాలని తెలియజేశారు అందరికీ శక్తివంతంగా ఉండడం ఎలా ఆ శక్తిని ఎవరిస్తున్నారు జ్ఞానవంతంగా ఉండడం ఎలా ప్రకృతి లేని ప్రదేశాలలో జ్ఞానం ఎందుకు ఉండదు ఆ ప్రాంతంలో ఏ జీవరాశి ఎందుకు ఉండదు అన్న విషయాలపై స్పష్టంగా తెలిపారు. తదనంతరం విద్యార్థులతో మొక్కలు నాటుతామని ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో విద్యార్థులతో కళాశాల సిబ్బంది చంద్రమౌళి ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం..

- భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుదాం
- స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలు దరిద్దాం
- రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ: పట్టణ కేంద్రంలో గాంధీ విగ్రహం నుండి హర్ఘర్ తిరంగ సందర్భంగా బుధవారం రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, జాతీయ జెండాను ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. అంబేద్కర్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ వద్దకు చేరుకొని మానవహారం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని, దేశ స్వాతంత్ర్యం కోసం అనేక మంది వీరులు త్యాగం చేసి 200 సంవత్సరాల బ్రిటీష్ పాలకులు పరిపాలన నుంచి దేశ విముక్తి చేశారన్నారు. ప్రతి భారతీయునిలో దేశ భక్తి పెంపొందించేలా హర్ఘర్ తిరంగ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామని తెలియచేసారు. స్వాతంత్ర సమరయోధుల నిస్వార్థ సేవలను గుర్తు చేసుకొని సత్కరించుకోవాల్సి ఉందన్నారు. ఆజాదీ అమృత్ మహోత్సవ్ భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించి హర్ఘర్ తిరంగా కార్యక్రమాలను జిల్లాలో ప్రతి మండల కేంద్రాల్లో, గ్రామాల్లో వాడవాడలా జాతీయ సమగ్రతను స్మరించుకునే విధంగా జాతీయ జెండాను ఎగురవేయాలని, గాంధీజీ కలలు కన్న విధంగా గ్రామ స్వరాజ్యం కోసం అందరూ పాటుపడాలని, అలాగే చేనేత పరిశ్రమ ను కాపాడటానికి అందరూ కృషి చేద్దామని, అలాగే చేనేత వస్త్రాలు గురించి జాతి సమగ్రతను కాపాడుదాం అని గ్రామ స్వరాజ్యం గాంధీ గ్రామ స్వరాజ్యానికి పాల్పడదామని తెలియచేసిన మంత్రి సవితమ్మ. ఈ కార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగురవేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు ఆగస్టు 15వ తేదీన నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రతి ఇంట్లో జాతీయ పతాకం ఎగురవేసి దేశభక్తిని చాటుకోవాలని ధర్మవరం అసెంబ్లీ ఇంచార్జ్, బీజేపీ నాయకుడు హరీష్ తెలిపారు. హర్ఘర్ స్థిరంగా అనే కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కాలేజీ సర్కిల్ నుండి ప్రారంభమై కళాజ్యోతి, ఎన్టీఆర్ సర్కిల్, గాంధీనగర్ సర్కిల్ వరకు దేశభక్తి నినాదాలతో కొనసాగింది. అనంతరం వారు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకొని, వారి అడుగు జాడల్లో నడుస్తూ, నేడు భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తిని నింపడమే కాకుండా, మహోజ్వాల చరిత్ర కలిగిన మన దేశ సమగ్రత కాపాడటం మనందరి కర్తవ్యం అని తెలిపారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకరం అన్నారు. మన తెలుగువాడైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జాతీయ జెండా ప్రతి ఇంటిపై ఎగరడం మనకు ప్రత్యేక గర్వకారణమని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు మనలో జాతీయ భావాన్ని కల్పిస్తాయని, స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబటి సతీష్, జింక చంద్రశేఖర్, షాకే ఓబులేష్, గుండా పుల్లయ్య, చంద్ర, నబి రసూల్, చంద్ర, మహేష్, నగేష్ పాల్గొన్నారు.

వర్గీకరణ విజయోత్సవానికి తరలిన ఎమ్మార్పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-ధర్మవరం: 30 సంవత్సరాలు అలుపెరుగని పోరాటం చేసి, ఎన్నో ఒడిదుడుకులు, ఎన్నో సమస్యలు, ఎన్నో విమర్శలు, ఎన్నో అడ్డంకులను ఎదుర్కొని అంతిమ విజయాన్ని సాధించి, ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు వెలబడిన తర్వాత, మొదటిసారిగా ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు వస్తున్న సందర్భంగా మాదిగలకు ఆరాధ్య దేవుడైన మందకృష్ణ మాదిగకు స్వాగతం పలకడానికి, నియోజకవర్గంలోని ధర్మవరం, తాడిమర్రి, పట్టణంలోని గుడ్ షెడ్ కొట్టాలా ధర్మపురి కేతిరెడ్డి కాలనీ, ఎమ్మార్పీఎస్ నాయకులు కమిటీ సభ్యులు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ దగ్గర నుండి బాబు జగ్జీవన్ రావు విగ్రహం సభ వరకు స్వాగతం పలుకుతూ జై మాదిగ, జై జై మాదిగ అంటూ నినాదాలు హోరెత్తించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భూదప్ప, రామాంజనేయులు, శివయ్య, జి.రామాంజనేయులు, నాగరాజు, వంశీ, సుధాకర్, బాబయ్య, యాదగిరి, ప్రసాద్, రామ్మూర్తి, గోవిందప్ప ,పోతులయ్య, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్వాక్రా సంఘాల సీసీలా.. కలెక్షన్ల కింగ్‌లా..!

విశాలాంధ్ర-పరిగి : పరిగి మండలంలోని ఊటుకూరు గ్రామపంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య సంఘానికి సంబంధించిన సమాచారాన్ని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినందుకు, ఓ మహిళా సంఘానికి సంబంధించిన శ్రీనిధి రుణాన్ని సిసి లక్ష్మీపతి వాయిదా వేయించిందని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గ్రామ సమైక్య సంఘంలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలు రావడంతో ఓ యువకుడు సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారాన్ని కోరినందుకు అధికారుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సదరు వ్యక్తి బంధువులకు సంబంధించిన శ్రీనిధి లోను వాయిదా వేస్తూ సిసి, యానిమేటర్లు ఇబ్బందులు కలగజేస్తున్నట్లు తెలిసింది. ఇదే విషయం సదురు సంఘం సభ్యులు సీసీ లక్ష్మీపతిని అడగగా మీ బంధువులు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నారు. కావున ఆ దరఖాస్తును వెనక్కి తీసుకుంటే లోను ఇప్పించగలమన్నారు. గ్రామ సమైక్య సంఘం లీడర్, ఆనిమేటర్లు, సీసీ ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ వచ్చారన్నారు. ఇదే విషయంపై వివరణ కోరగా గ్రామ సమైక్య సంఘం లీడర్ రత్నమ్మ, సిసి లక్ష్మీపతిలు పొంతన లేని సమాధానాలు చెప్పడం జరిగింది.

అంతేకాకుండా సీసీలు మహిళా సంఘాలకు రుణాలు మంజూరైనప్పుడు లక్షకు నికరంగా రూ.5 వేల రూపాయలు వసూలు చేస్తున్నట్లు కూడా తెలిసింది. ఈ విధమైన వసూళ్లు ఒక పరిగి మండలంలోనే కాకుండా చుట్టుపక్కల ఉన్న అన్ని మండలాల్లోనూ కూడా కొనసాగుతుందని, సీసీలు డిమాండ్ చేసినంత డబ్బు చెల్లించిన వారికి అనుకూలంగా పనిచేస్తూ ఇవ్వని వారిపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కూడా తెలిసింది. ఈ విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామ యానిమేటర్లు, సీసీల పై ఉన్నతాధికా రులు తగు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు కోరడమైనది.

మార్పు రాకపోతే రౌడీషీట్ ఓపెన్ చేస్తా

– గంజాయి, మట్కా, లాటరీ కేసుల నిందితులకు డీఎస్పీ శ్రీలత హెచ్చరిక

విశాలాంధ్ర-కదిరి : పట్టణంలో గంజాయి, మట్కా, లాటరీ కేసులలో నిందితులు రౌడీ షీటర్లకు డీఎస్పీ శ్రీలత ఆధ్వర్యంలో కౌన్సిల్లింగ్ ఇచ్చారు. గతములో గంజాయి కేసులలో నిందితులుగా ఉన్న షేక్ ఖాజావలి, షేక్ ఫారూక్, షేక్ వలిబాష,గంజాయి వ్యవహారాలతో సంబంధం ఉన్న గంగన్న, అల్తాఫ్, హరి, కాళ చింటూ, క్రికెట్ బెట్టింగ్ కేసులలో ముద్దాయిలు షేక్ ఖాజా మొయిద్దీన్, షేక్‌జాకీర్, షేక్ ఇబ్రహీం, షేక్ షఫీ, బెట్టింగ్ వ్యవహారాలతో సంబంధం ఉన్న మల్లికార్జున, సనా ఉల్లా మట్కా కేసులలో గతములో ముద్దాయిలుగా ఉన్నకె ఎస్.ఇమ్రాన్, ఇర్ఫాన్, కరీమ్, దండె నాగరాజు, పఠాన్ రహంతుల్లా, ఖాదర్ బాషా,ఖలీల్, కనికరం అంజినేయుల సెల్ ఫోన్ కాల్ డేటా, బ్యాంకు అకౌంట్ స్టేట్మెంట్ లను, ఇతర ఆధారా లను కూడా పరిశీలించన తర్వాత వారి ప్రమేయము ఉన్నట్లు తేలితే వారిపై కేసులు నమోదు,కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. మరో మారు అలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు, రౌడీ షీట్‌లు ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. కౌన్సిలింగ్ అనంతరం తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ డివి నారాయణ రెడ్డి, ఎస్ఐ బాబ్జాన్ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

విశాలాంధ్ర-ధర్మవరం: రక్తదానం మరొకరికి ప్రాణదానం అవుతుందని, రక్తదానం చేయుటలో ఎటువంటి అపోహలకు తావు ఇవ్వరాదని రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ కన్నా వెంకటేష్ తెలిపారు. 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఈనెల ఆగస్టు 15న నిర్వహించబడే వేడుకలకు పురస్కరించుకొని పట్టణంలోని రాకింగ్ స్టార్స్ డాన్స్ స్టూడియో కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. అనంతరం కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో దాదాపు 30 మంది రక్తదానంను మహిళలు, పురుషులు వచ్చి రక్తదానం చేశారన్నారు. దాదాపు 5 సంవత్సరాలుగా బ్లడ్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ రక్తాన్ని తాడిపత్రి చుట్టుపక్కల ఉన్న తలసేమియా చిన్నారులకు అందజేస్తామన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి రక్తదాతకు కృతజ్ఞతలను తెలియజేశారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కేత లోకేష్, ట్రస్టు సభ్యులు జయప్రకాష్, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, శంకరా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అశోక్, విజయ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన న్యాయవాదుల సెటిల్ టోర్నీ

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కోర్టు ఆవరణలో న్యాయ వాదుల బార్ అసోసియేషన్, స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నాలుగు రోజులుగా షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించబడ్డాయి. షటిల్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్లో ఇడప బత్తిని ప్రసాద్, పెద్దన్న విన్నర్స్‌గా, రాఘవేంద్ర, బాబా, సీనియర్ న్యాయ వాదులు రామకృష్ణారెడ్డి, దుర్గాప్రసాద్, నూర్ మహమ్మద్, కృష్ణయ్య, గోపికృష్ణ ధనస్సుగా విజేతలు అయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు కరీం ఆధ్వర్యంలో విన్నర్స్‌కు రన్నర్స్‌కు బహుమతులను ప్రదానం చేశారు. విజేతలు మాట్లాడుతూ సెటిల్ టోర్నీ లాంటి క్రీడలు కోర్టు ఆవరణలో నిర్వహించడం, మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు.

ప్రతిఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి

- ఎంఈఓ.. రాజేశ్వరి దేవి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రతిఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలని, అప్పుడే దేశం సౌభాగ్యంగా ఉంటూ కష్టాలు తొలగి సుఖవంతమైన జీవితం లభిస్తుందని ఎంఈఓ రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని సూర్య హై స్కూల్ కరెస్పాండెంట్ నరేంద్రబాబు, ఎంఈఓ రాజేశ్వరి దేవి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని ఘర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ర్యాలీ నిర్వహించిన అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు మా పాఠశాల ఆధ్వర్యంలో ఎంఈఓ నేతృత్వంలో 200 కుటుంబాలకు మన జాతీయ పతాకాలను విద్యార్థుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఇటువంటి అవకాశం కేంద్ర ప్రభుత్వం కల్పించడం పట్ల నరేంద్రబాబు తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా చిన్నతనము నుండే దేశభక్తిని పెంపొందించుకుంటే ఉజ్వలమైన భవిష్యత్తు లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏబీవీపీ నాయకులు శీనా, చక్రి, హరి, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

- కలెక్టర్ టిఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే వేడుకలలో బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ రాష్ట్రమంత్రి ఎస్. సవిత పాల్గొంటారన్నారు. 9:05 గంటలకు జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారన్నారు. 9 5 గంటలకు ప్రభుత్వ శాఖల అభివృద్ధిపై శకటాల ప్రదర్శన ఉంటుందన్నారు. 10:40 గంటలకు పాఠశాలల బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. 11:10 గంటలకు ప్రభుత్వ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసపత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. అనంతరం ప్రభుత్వ శాఖల స్టాల్స్ ప్రదర్శన ఉంటుందన్నారు. వేడుకల ఏర్పాట్లపై పోలీస్ పరేడ్ మైదానాన్ని కలెక్టర్, జేసీ అభిషేక్‌కుమార్, ఎస్ పివి.రత్న, అదనపు ఎస్పీ విష్ణు, ఆర్డిఓ భాగ్యరేఖ పాల్గొని పరిశీలించారు.

డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం

మంత్రి సవితమ్మ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణం బోయగేరికి వెళ్లే రహదారిలో మంగళవారం రాత్రి కురిసిన వర్షపు నీటితో డ్రైనేజీ అంత రోడ్డు మీదకు రావడంతో విద్యార్థులకు, ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉంటే బుధవారం డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచుటకు అధికారులకు కలిసి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అక్కడికి వెళ్లి ఆ డ్రైనేజీ కాలువను పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమస్యను త్వరలో శాశ్వత పరిష్కారం చేస్తామని, అంతవరకు ఇప్పుడు వెళ్తున్న డ్రైనేజీ వ్యవస్థ ను అలాగే వెళ్ళని అందరికీ సర్ది చెప్పారు. మంత్రితో పాటుగా నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అన్ని కళాశాలలో జాతీయ జెండా ఎగురవేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రవేట్ జూనియర్ కళాశాలలో జాతీయ జెండా ఎగరవేయాలని, ఈ సమాచారాన్ని విద్యార్థులకు సిబ్బందికి తెలియజేయాలని డీఐఈఓ రఘునాథరెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురువేయాలని, ప్రతి ఒక్కరూ దేశం కొరకు అహర్నిశలు కృషి చేయాలని మహాత్ములు చూపిన బాటలో నడిచి దేశభక్తిని చాటాలనితెలిపారు. భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని తెలిపారు.

గవర్నర్ విందుకు ధర్మవరం డిజైనర్ నాగరాజుకు ఆహ్వానం

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా "అట్ హెూమ్" అనే కార్యక్రమంలో పాల్గొనేందుకు ధర్మవరం పట్టణానికి చెందిన డిజైనర్ నాగరాజుకు విజయవాడలోని రాజ్ భవన్ గవర్నర్ నుంచి ఆహ్వాన పత్రిక అందింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను డిజైనర్‌గా కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నారని, చీరలపై దేశ నాయకుల, దేవుళ్ళ చిత్రపటాలను కూడా చిత్రించినట్లు చెప్పారు. ఆర్డీవో వెంకట శివరామిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ ఎమ్మార్వో అంపయ్య చేతుల మీదిగా ఈ ఆహ్వాన పత్రికను అందుకున్నానని చెప్పారు. గవర్నర్ ఇచ్చే విందుకు నన్ను ఆహ్వానించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలను, చేనేత పరిశ్రమను ఆదుకునే విధంగా వివరాలను గవర్నర్‌కు వినతి పత్రం అందజేస్తానని చెప్పారు. ఈ అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. గవర్నర్ విందుకు ఆహ్వానం పట్ల పలువురు చేనేత కార్మిక నాయకులు, పట్టణ ప్రముఖులు, చేనేతలు హర్షం వ్యక్తం చేశారు.

నాణ్యత ప్రమాణాలతో రోడ్డు పనులు పూర్తి చేస్తాం

ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

విశాలాంధ్ర-కదిరి: కదిరి రాయచోటి డబుల్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ భూమి పూజ చేశారు. బుధవారం రూరల్ పరిధిలోని కమతంపల్లి వద్ద భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో మూడు నెలల్లో రోడ్డు నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలతో కూడిన పనులు చేసి సకాలంలో పూర్తి చేసి రహదారి నిర్మాణాన్ని వినియోగం లేకి తీసుకు వస్తానని పేర్కొన్నారు. గడిచిన ఐదు సంవత్సరాలు ప్రజల దురదృష్టమో పాలకుల నిర్లక్ష్యంమో రాజకీయ వేధింపులు తప్ప అభివృద్ధి చేసింది శూన్యం అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. గత 20 సంవత్సరాల కాలంలో రాజకీయాలలో పనిచేస్తూ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం మంచి పనులు చేస్తూ పడకేసిన పాలనను గాడిలోకి తీసుకావస్తూ భవిష్యత్ తరాల కోసం పని చెయ్యాలని అధికారులను కోరారు. ప్రజలలో మార్పు వచ్చిందని నాణ్యమైన పనులతో సకాలంలో రోడ్డు పూర్తి చెయ్యాలని ఇంజనీరింగ్, కాంట్రాక్టర్ కృష్ణమోహన్ నాయుడు సూచించారు.

పోలీస్ వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తాం

ఎస్పీ రత్న..

విశాలాంధ్ర-ధర్మవరం: జిల్లాలోని పోలీసు వ్యవస్థను మరింత పటిష్ట పరుస్తామని, జిల్లాలో సిబ్బంది కొరతను కూడా అతి త్వరలో పరిష్కరిస్తామని ఎస్పీ రత్న తెలిపారు. బుధవారం ధర్మవరంలోని వన్‌టౌన్, టూ టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్లోని పలు రికార్డులను పరిశీలించారు. దీర్ఘకాలికంగా ఉన్న కేసులను త్వరితగతంగా ఛేదించాలని సిఐలకు ఎస్సైలకు సూచించారు. అదేవిధంగా నేడు యువత సంబంధంలేని విషయాలలో జోక్యం చేసుకోవడం, గొడవలకు దిగడం లాంటివి చేయవద్దని వాళ్ల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలిపారు. పోలీస్ స్టేషను వచ్చే ప్రజలను గౌరవంగా పలకరిస్తూ వారి సమస్యను పరిష్కరించే దిశలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. కదిరి, పెనుకొండ ,హిందూపురం ధర్మవరం ప్రాంతాలలో ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు చేపడుతున్నామని, ఇందుకు విధివిధానాలపై పోలీస్ స్టేషన్లోని సిఐలకు ఎస్ఐలకు తగిన సూచనలు ఇస్తున్నామన్నారు. వాహనాల తనిఖీలు పక్కాగా చేపట్టి గంజాయి రవాణా, మద్యం అక్రమ రవాణా అరికడతామన్నారు. జిల్లాలో అక్కడక్కడ దొంగతనాలు అధికంగా జరిగే విషయం వాస్తవమని, వాటిని అరికట్టే విషయంలో పగడ్బందీ ప్రణాళిక ఏర్పాటు చేసుకొని ప్రత్యేక టీములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రజలు ఏ సమస్యనైనా ధైర్యంగా పోలీస్ స్టేషనుకు వచ్చి ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎక్కడ ఎటువంటి పొరపాట్లకు నిర్లక్ష్యానికి తావు ఇవ్వకుండా అన్ని చర్యలు తప్పక చేపడుతామని తెలిపారు. కోర్టు వ్యవహారాలు, భూ తగాదాల విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధను కనపరిచే విధంగా జిల్లాలోని అన్ని పిఎస్‌లకు ఆదేశాలను ఇచ్చామన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో అప్రమత్తంగా ఉండే విధంగా నైట్ బీట్లు తప్పనిసరిగా పారదర్శకంగా అమలు చేయాలని తెలపడం జరిగిందన్నారు. అంతేకాకుండా జిల్లాలో ఇటీవల కొన్ని కేసులను అతి కొద్ది రోజుల్లోనూ ఛేదించిన ఘటనలను వివరించారు. పోలీస్ వ్యవస్థలో నిర్లక్ష్యం, అశ్రద్ధ కరపరచకూడదన్నారు.దీర్ఘకాలంగా ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కారం చేసేంతవరకు అతి త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు. దొంగతనాలు జరిగే మండలాలలో అప్రమత్తంగా ఉండాలన్న ఆదేశాలను పీఎస్సీలకు తెలిపామన్నారు. నైట్ బీట్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని డీఎస్పీలను ఆదేశించామన్నారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్ జరిగినప్పుడు వాటిని త్వరితగతిన ఛేదించుటకు అన్ని చర్యలు కూడా చేపట్టడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసులు, టూ టౌన్, రూరల్ ఎస్సైలు, సిఐలు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌ను పారద్రోలుదాం

అనుమానంగా ఉన్నవారు పరీక్షలు చేయించుకోవాలి.. మెడికల్ ఆఫీసర్ రామకృష్ణ

విశాలాంధ్ర-చిలమత్తూరు రూరల్ : ఆంధ్రప్రదేశ్ హెచ్ఐవి / ఎయిడ్స్ నిర్మూలన నియంత్రణ మండలి, అనంతపురం హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ, నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ తరపున బుధవారం చిలమత్తూరు సబ్ సెంటర్‌లో 'మీకు తెలుసా "ఐఈసి హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా.రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లాలో క్రొత్తగా హెచ్.ఐ.వికి గురయ్యే బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోందని, అనుమానం ఉన్నవారంతా తప్పనిసరిగా హెచ్.ఐ.వి రక్త పరీక్ష చేయించుకోవాలని తెలియజేశారు. చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం డీ.ఆర్.పి రమేష్ యాదవ్, మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధి ఎలా వస్తుంది, ఎలా రాదు ఒక వేళ హెచ్.ఐ.వి పాజిటివ్ అయితే ఏ.ఆర్.టి సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని వైరస్ నుండి పూర్తిగా కోలుకొని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపరాదన్నారు. కార్యక్రమంలో డీ.ఆర్.పి రమేష్ యాదవ్,జోనల్ సూపర్వైజర్ వెంకట్, ఎం.పి.హెచ్.ఏ పద్మావతి, కవిత,లింక్ వర్కర్స్ హరి, రాజశేఖర్, చైతన్య, తిప్పేస్వామి, ఐసీడీఎస్ సూపర్ వైజర్స్ లలిత, సునిత, రాధ, సన్నీరమ్మా పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 14, ఆగస్టు 2024

పిఎసిఎస్‌లో సభ్యత్వాన్ని పునరుద్ధరించుకోండి

విశాలాంధ్ర-అగళి : మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రైతులు తమ సభ్యత్వాన్ని పునరుద్ధరించు కోవాలని సీఈఓ భోజన్న తెలిపారు. గతంలో రూ.300లు నగదు చెల్లించి సభ్యత్వం తీసుకున్న రైతులు వెంటనే ఈ కేవైసీ (డిజిటలైజేషన్) చేయించుకోవాలన్నారు. సంఘంలో సభ్యత్వం తీసుకొని ఇంతవరకు ఏ విధమైన లావాదేవీలు జరపని సభ్యులు కూడా సంఘంలో సభ్యులుగా కొనసాగాలంటే ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ఒన్‌బి సమర్పించి డిజిటలైజేషన్ చేయించుకుని పునరుద్ధరించుకోవాలని కోరారు. ఏవైనా సందేహాలు ఉంటే భోజన్న సీఈవో 94416 69529, సిబ్బంది నరసింహప్ప 85004 95684 నెంబర్‌లకు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చన్నారు.

రైతులు సబ్సిడీ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : ప్రభుత్వం సరఫరా చేసే సబ్సిడీ వ్యవసాయ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విడపనకల్లు మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య సూచించారు. మండల పరిధిలోని కొత్తకోట, కొట్టాలపల్లి గ్రామాలలో బుధవారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డ్రిప్ మరియు స్ప్రింక్లర్లను 5ఎకరాలు ఉన్న రైతులకు 90% శాతం సబ్సిడీతో మరియు అంతకంటే ఎక్కువ ఎకరాలు ఉన్న రైతులకు 70% శాతం సబ్సిడీ తో మంజూరు చేస్తుందని తెలిపారు. కావలిసిన రైతులు ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అనంతరం 2024 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఈ క్రాఫ్ నమోదు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రాఫ్ట్ నమోదు జాయింట్ ఆజమాయిషిలో ఉన్నందున వ్యవసాయ అధికారులు, విఆర్ఓ, విలేజ్ సర్వేయర్లు సమన్వయం చేసుకొని ఈ క్రాఫ్ నమోదు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓలు అబ్దుల్ కరీం, శివలత మరియు రైతులు పాల్గొన్నారు.

అంగన్వాడిలో భేటి బచావో భేటీ పఢావో అవగాహన

విశాలాంధ్ర-గోరంట్ల: సోమందేపల్లి ప్రాజెక్ట్ లోని గోరంట్ల మండలంలోని కమ్మవారి పల్లి,మల్లాపల్లి హైస్కూల్ లలో సూపర్వైజర్ రజిత ఆధ్వర్యంలో భేటి బచావో భేటీ పఢావో అవేర్నెస్ కార్యక్రమంనిర్వహించారు, సూపర్వైజర్ రజిత మరియు అవుట్ రిచ్ వర్కర్ లక్ష్మి ప్రసన్న చైల్డ్ మ్యారేజ్ ల వలన జరిగే అనర్థాలు గురించి గుడ్ టచ్,బ్యాడ్ టచ్ గురించి బాలిక సంరక్షణ చట్టాల గురించి వివరించారు, అనంతరం కమ్మవారి పల్లి అంగన్వాడీ కేంద్రంలో మరియు బూగానిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో లబ్దిదారులతో మొక్కలు నాటారు. త్రివర్ణ పతాకంతో స్కూల్ టీచర్స్ మరియు అంగన్వాడీ కార్యకర్తలు పిల్లలతో బూగానిపల్లి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టీచర్లు అశ్విని, ఎ ఎన్ ఎమ్ చిన్న చెన్నమ్మ ,జయలక్ష్మి,మల్లాపల్లి హెచ్ ఎమ్ టీచర్లు,బూగానిపల్లి స్కూల్ టీచర్స్ రేష్మ, రాజశేఖరరెడ్డి మరియు బూదిలి, పాలసముద్రం అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయి చైతన్య పాఠశాల క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-గుత్తి: పట్టణంలోని శ్రీ సాయి చైతన్య పాఠశాలలో బుధవారం కరస్పాండెంట్ షేక్షావలి అధ్యక్షతన,ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం పాఠశాల లో మొక్కలు నాటారు. అనంతరం కరస్పాండెంట్ షెక్షావలి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు ,అలాగే పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షెక్షావలి, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది మనోజ్,ప్రకాష్,సబిరా మరియు పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడికి నూతన భవనాలు నిర్మించాలని వినతి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌కి వినతిపత్రం అందజేసిన సిఐటియు యూనియన్ పెనుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఉన్న పెనుకొండ, రొద్దం మండలంలో గత రెండు రోజుల నుండి వర్షం కురుస్తుండడం వల్ల అంగన్వాడి కేంద్రాలు శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాలు పెంచులు ఊడి కిందకు పడుతున్నాయి. చిన్నపిల్లలు భయంతో బయటకు పరుగులు పెడుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పరిస్థితి ఉన్న కూడా ఐసిడిఎస్ అధికారులు స్పందించక పోవడం చాలా దారుణం. చిన్నపిల్లలు తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు చిన్న పిల్లలను పంపడానికి భయాందోళనకు గురవుతున్నారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను కొన్ని మరమ్మతులు చేసి ప్రభుత్వ స్థలాలు ఉన్నా కూడా ఐసిడిఎస్ అధికారులు రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్కెచ్ తీసుకొని అంగన్వాడి కేంద్రాలు మంజూరు చేయాలని, వెంటనే సబ్ కలెక్టర్ స్పందించి అంగన్వాడి కేంద్రాలను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో రమేష్, బాబావలి ,అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి భావమ్మ, ప్రాజెక్ట్ కోశాధికారి మాబునిస, సెక్టార్ లీడర్లు సావిత్రమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

వైసీపీ నాయకుడు తల్లి మృతికి నివాళులర్పించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం గుట్టూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు అంజినేయులు మాతృమూర్తి కొండమ్మ(80) బుధవారం ఆమె మృతి చెందిన విషయం తెలుసుకొని గుట్టూరు గ్రామానికి వెళ్లి కొండమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, వైస్ ఎంపీపీ రామాంజినేయులు, కౌన్సిలర్ రామాంజినేయులు ,వెంకటరముడు, తదితరులు పాల్గొన్నారు.

పల్లె సింధూరవ్యక్తిగత పిఏగా ముద్దపాటి

విశాలాంధ్ర-పుట్టపర్తి: ఎమ్మెల్యే పల్లె సింధూరకు వ్యక్తిగత కార్యదర్శిగా అధికారికంగా ముద్దపాటి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. బుధవారం ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ కమిషనర్ మరియు రాష్ట్ర డిజిపి ద్వారకాతిరుమలరావు నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఉమ్మడి అనంత పురం జిల్లా ఆర్టీసీ ఉద్యోగిగా పనిచేస్తూ ఎన్ ఎం యు యూనియన్ లో పలు పదవులలో ఉండి ఉద్యోగుల సంక్షేమానికి అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర కార్యదర్శిగా ఇలా ఎన్నో పదవులు పొంది ఆర్టీసీలో కూడా మంచి గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వ్యక్తిగత పీఏగా 15 ఏళ్లు పైగా డిప్యూటేషన్ పై పనిచేశాడు. దీంతో నియోజకవర్గం పై నాయకులపై ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారు. అపార అనుభవమున్న ముద్ద పాటి తిరిగి ప్రస్తుత ఎమ్మెల్యేకి వ్యక్తిగత కార్యదర్శిగా నియమితులైనందుకు నియోజకవర్గంలోని పలువురు నాయకులు అభినందించారు.

అంగన్వాడి ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేత

విశాలాంధ్ర-గుత్తి : పట్టణం ఐసిడిఎస్ కార్యాలయంలో బుధువారం సిడిపిఓ ఢిల్లీశ్వరి ఆధ్వర్యంలో 50 మంది అంగన్వాడీ టీచర్లకు ఆరుగురు, హె ల్పర్స్ 8 మంది సూపర్వైజర్లకు ప్రశంస పత్రం, శాలవలతో ఘనంగా సన్మానించారు. అనంతరం సిడిపిఓ ఢిల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది తమ విధులలో రాణించినందుకు గాను వారికి ప్రశంసా పత్రం అందజేశారు.అలాగే తమ విధులలో మరింత రాణించాలని ఆదేశించారు.

అనాధ వృద్ధురాలికి అంతిమ సంస్కారాలు

విశాలాంధ్ర-అనంతపురం : నగరంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ నందు నివాసం ఉంటున్న వృద్ధురాలు వెంకమ్మ వయసు 104 వృద్ధాప్యం కారణంగా శివైక్యము చెందింది. ఆమెకు దగ్గర బంధువులు గాని ఎవరు లేకపోవడంతో ఆమె అంత్యక్రి యలకుసహాయం చేయవలసినదిగా ఇరుగు పొరుగువారు ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్, ఫ్రెండ్స్ సొసైటీ, సహృదయ సేవా సమితి వారిని కోరారు అని సంస్థ అధ్యక్షులు తాడిమర్రి లాల్‌బాషా, బాలకృష్ణ, చంద్ర శేఖర, నిరంజన్ తెలిపారు. ఈ నేపథ్యంలో మానవతా దృక్పథంతో 104 సంవత్సరాలు వృద్ధురాలు వెంకమ్మకు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తమ సొంత ఖర్చుల తో హైందవ సంప్రదాయంలో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. స్వచ్ఛంద సంస్థల ద్వారా నిర్వహించిన ఈ సేవకు, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

సీఐ శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-గోరంట్ల: మండల నూతన సీఐగా బోయ శేఖర్ భాద్యతలు చేపట్టడంతో మండల జనసేన నాయకులు కలసి మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం గోరంట్లలో కొందరు యువకులు బైక్‌లపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఆకాతాయి లపై చర్యలు తీసుకోవాలనీ కోరారు.జిల్లా కార్యదర్శి సురేష్. జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్. జిల్లా కార్యక్రమాల కమిటీ సభ్యుడు వెంకటేష్. మండల అధ్యక్షుడు సంతోష్. నియోజకవర్గ నాయకుడు అనిల్. మండల నాయకులు రాఘవేంద్ర. నరేష్. శ్రీనివాసులు. శ్రీరాములు. రమేష్ కమ్మలవండ్ల పల్లి రాజు. వడిగేపల్లి రమేష్.రమణ మురళి. వెంకీ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

విశాలాంధ్ర-గుత్తి (గుంతకల్): పట్టణంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతకల్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆర్డీవోకార్యాలయంలో అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వందలాది మంది విద్యార్థులు పేద మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు ప్రధానంగా వెనకబడి వర్గాల కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యను అభ్యసించడానికి గుంతకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వస్తున్నారు. హాస్టల్ లేకపోవడం వలన విద్యార్థులు ప్రతిరోజు 40-60 కిలోమీటర్లు దూరం ప్రయాణం చేసి విద్యార్థులు విద్యను అభ్యసించాల్సింది పరిస్థితి ఏర్పడుతుంది చాలామంది ఆర్థిక ఇబ్బందులు వలన చదువుకు దూరంకావడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాల అనుబంధంగా గర్ల్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి కళాశాల సంఖ్య పెరగడానికి దోహద పడాలని అదేవిధంగా పేద మధ్యతరగతుల కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి అవకాశాలు కల్పించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాకీర్, చందు,సాయి, పవన్, దినేష్,రవి,చరణ్ తదితరులు పాల్గొన్నారు

శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు-మంత్రి పయ్యావుల

విశాలాంధ్ర-అనంతపురం : శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్దరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ తుంగభద్ర డ్యాం19 గేటు కొట్టుకొనిపోయిన తర్వాత మంగళవారం నుండి పనులు వేగవంతం చేయడమైనదన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేయడం జరుగుతోందని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైనదని, పనులను శరవేగంగా మూడు కంపెనీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈరోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేయబడుతుందని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసుకోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున, ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా, వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజనీర్లు సాసోపేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారం లేకుండా నీటిపై పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఈ రోజు సాయంత్రం గేట్లు, క్రేన్లు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు. బుధవారం ఉదయం అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభించి ఈ కార్యక్రమాలన్నింటికీ కూడా శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ పనులన్నీ తప్పకుండా ఫలితాన్ని ఇస్తుందని, తద్వారా మన ప్రాంతాన్ని నీటి కొరత రాకుండా చూసుకోవడానికి అవకాశం ఉంటదని, ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి డెవలప్మెంట్ మీతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు

పాఠశాల వంటగదిని పరిశీలించిన ఛైర్మన్

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని కోమలి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల వంటగదిని, అంగన్వాడి కేంద్రాన్ని బుధవారము పాఠశాల చైర్మన్ సుంకర పెద్దిరాజు పరిశీలించారు. మొదటగా పాఠశాలలోని మధ్యాహ్నం భోజనాన్ని, అంగన్వాడి కేంద్రంలోని భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంట గది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు వంట వండే, భోజనం వడ్డించే సమయంలో సూచి, శుభ్రత పాటిస్తూ పిల్లలకు అందించాలన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో పసిపిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వం ద్వారా పంపిణీ చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు, గర్భవతులకు, కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందించాలని సూచించారు. ఏవైనా భోజన పంపిణీలో అవకతవకలు జరిగితే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

కేరళ వరద బాధితులకు సిఐటియు విరాళాలు సేకరణ

విశాలాంధ్ర-పుట్టపర్తి : కేరళ రాష్ట్రంలోని వాయునాడ్ వరద బాధితుల సహాయార్థమై పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు విరాళాలు సేకరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం నుంచి విద్య గిరి వరకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేరళ రాష్ట్రంలోని వాయునాడ్ ప్రాంతంలో సర్వం కోల్పోయిన బాధితులకు విరివిగా విరాళాలు అందించి ఆదుకోవాలని కోరామన్నారు. విరాళాలు ఇచ్చిన ప్రతి రూపాయి బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తోందన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈరోజు విరాళాలు మొత్తం 8610 రూపాయలు వచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని కేరళ ముఖ్య మంత్రి సహాయ నిధికి పంపుతామన్నారు. విరాళాలు అందించిన ప్రజలకు ఉద్యోగులకు వ్యాపారస్తులకు అన్ని వర్గాల వారికి సిఐటియు తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్, పెదపల్లి బాబా, భవన నిర్మాణ కార్మికులు సుధాకర్, రమేష్, మున్సిపల్ కార్మికులు నాగార్జున, రామయ్య, పెద్దన్న, సత్య సాయి నీటి సరఫరా యూనియన్ నాయకులు మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హరిపురం వద్ద బైక్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పెనుకొండ: హరిపురం వద్ద బుధవారం కురుబవాండ్లపల్లికి చెందిన పార్వతమ్మ హరిపురం వద్ద ఉన్న పొలం దగ్గరికి వెళ్తుండగా జాతీయ రహదారి 44 దాటుతుండగా పెనుకొండ వైపు నుంచి గుట్టూరుకు వెళుతున్న నరేంద్ర మోటార్ బైక్ పై వేగంగా వచ్చి పార్వతమును ఢీకొట్టగా ఆమెకు ఎడమ కాలు పూర్తిగా విరిగిపోగా తలకు గాయాలయ్యాయి. నరేంద్రకు కూడా తలకు గాయాలయ్యాయి. వీరిని 108 ద్వారా పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

టీ కేఫ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి.అస్మిత్

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని సాయిబాబా గుడి వద్దనున్న బద్దెల రాముడు నూతన గృహప్రవేశానికి బుధవారం తాడపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి హాజరై బహుమతి అందజేశారు. అనంతరంలక్ష్మీ ప్రియా థియేటర్ వద్ద టిడిపి కార్యకర్త మాయకుంట్ల నారాయణస్వామి టీ కేఫ్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు.మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, తెలుగుదేశం సీనియర్ నాయకులు చవ్వా గోపాల్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ ఆదినారాయణ, తెలుగు యువత నాయకులు రవి కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆది నరసింహా చౌదరి,నీలకంఠ, విజన్ స్కూల్ విశ్వనాథ్, గండికోట లక్ష్మణ్, సెల్ పాయింట్ చాంద్ బాషా, సుభహాన్, కరెంట్ రహమతుల్లా, శేఖర్, బొట్టు శేఖర్, మధురాజ్ ఫిరోజ్ బాషా, ఫైబర్ చందు కోడూరు నీలకంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులుగా..

విశాలాంధ్ర-ఉరవకొండ : ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఉరవకొండ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులుగా విడపనకల్ మండలం ఉండబండకి చెందిన హెచ్.వన్నూరు స్వామిని ఏకగ్రీవంగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర హై పవర్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఉరవకొండ నియోజకవర్గ "ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘము 'గౌరవ అధ్యక్షులుగాహెచ్.వన్నూరు స్వామిని నియమించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా వాల్మీకులందరూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వన్నూరు స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకముంచి రాష్ట్ర,జిల్లా కమిటీలుతో పాటు నా ఎన్నికలు సహకరించిన సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకి జాతి హక్కుల సాధన కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయి నుంచి మండల నియోజకవర్గ స్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి అందరిని సమన్వయం పరుచుకుంటూ ఏపీ వాల్మీకి బోయ సంఘం నిబంధనలకు లోబడుతూ సంఘంతో పాటు నాజాతి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

వైభవంగా శ్రీసత్యనారాయస్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : స్థానిక శ్రీ సత్యనారాయస్వామి దేవాలయంలో 18 వ వార్షికోత్సవ మహోత్సవ పూజలు వైభవంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాతసేవ,పంచామృతాభిషేకం నిర్వహించి పూర్ణాహుతి, శ్రీ రమాసత్యనారాయణస్వామి కళ్యాణోత్సవం నిర్వహించారు.సాయంత్రం స్వామివారి ఉత్సవం, ఊరేగింపు నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలోనే గోశాల ప్రారంభించారు. డీ.హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కొత్తపల్లి మల్లికార్జున, మాజీ డైరెక్టర్ మహేంద్ర, టీడీపీ నాయకులు పయ్యావుల అనిల్, పయ్యావుల నాగరాజు, సోమనాథ్ గౌడ్, ఎస్ వన్నూరుస్వామి, కొత్తపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

సరిహద్దులో కర్ణాటక మద్యం పట్టివేత

నలుగురు అరెస్ట్, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం

విశాలాంధ్ర-లేపాక్షి: జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు హిందూపురం డియస్పీ కన్లక్ష్ న్ ఆధ్వర్యంలో లేపాక్షి యస్ఐ గోపితో పాటు పోలీసులు బుధవారం తెల్లవారుజామున లేపాక్షిలోని చలపతి షెడ్డు వద్ద వాహనాలు తనిఖీ చేసారు. తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో కల్లూరు గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు కర్ణాటకలోని నగరిగెర నుండి కల్లూరుకు మద్యం ప్యాకెట్లను రెండు ద్విచక్ర వాహనాల్లో తీసికెళుతున్నారు. వారిని అదుపులోకి తీసుకుని వాటిని పరిశీలించగా వారి వద్ద నుంచి 1392 హైవార్డ్స్, 90 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని రెండు వాహనాలను సీజ్ చేసినట్లు యస్ఐ పేర్కొన్నారు. వారిపై కేసు నమోదు చేసుకుని కోర్టుకు హాజరు కోర్టు వారు రిమాండుకు తరలించారు.

గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కార్యదర్శులు కృషి చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : గ్రామాల యొక్క అభివృద్ధికి సర్పంచులు కార్యదర్శులకు కృషి చేయాలని ఎంపీపీ నరసింహులు అన్నారు. మూడు రోజుల పాటు సర్పంచులు కార్యదర్శులకు జరిగిన శిక్షణ కార్యక్రమాలు బుధవారం ముగిశాయి. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంపీపీ మాట్లాడుతూ మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల్లో నేర్చుకున్న అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని అమలు చేయాలన్నారు.స్థానిక పరిపాలనపై పట్టు సాధించి స్వరాజ్యపు కలలను సాకారంచేయాలన్నారు. పారిశుధ్యం ఘన వ్యర్థాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన తదితర కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి జయరాములు ఈఓఆర్డి చంద్రమౌళి, గ్రామ సర్పంచులు కార్యదర్శులు పాల్గొన్నారు.

రాప్తాడు సీఐగా టీవీ శ్రీహర్ష



విశాలాంధ్ర-రాప్తాడు: నియోజకవర్గ కేంద్రం రాప్తాడు మండలంలోని అప్ గ్రేడ్ పోలీసు స్టేషన్ సీఐగా టీవీ శ్రీహర్ష బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపడతామన్నారు. గ్రామాల్లో ఎవరైనా ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా ప్రవర్తిస్తే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. సమస్యలు నెలకొన్న ప్రజలు ఎవరైనా స్టేషన్ కు వస్తే సామరస్యంగా విని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

మిట్స్ కళాశాలలో హర్ గర్ తిరంగా

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ: మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న హర్ గర్ తిరంగా బుధవారం 78 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాలపై భాగంలో త్రివర్ణ పతాకాన్ని కళాశాల ప్రిన్సిపల్ యువరాజ్ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ ఇంటి పైన జాతీయ జెండాను ఎగురవేశారు దేశభక్తిని చాటుదామని అన్నారు.

ముగిసిన సర్పంచులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-బొమ్మనాహాల్: మండల కేంద్రమైన బొమ్మనహాళ్ లోని స్థానిక మండల పరిషత్‌కార్యాలయంలో ఎంపీడీవో షకీలాబేగం అధ్యక్షతన మూడు రోజుల పాటు నిర్వహించిన సర్పంచ్‌లు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా శానిటేషన్, సాలిడ్ వేస్టు మేనేజ్‌మెంట్, వీధి దీపాల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ, వర్మీకంపోస్టు తయారీ విధానం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈఓపిఆర్డి దాస్, సర్పంచు పరమేశ్, ముల్లంగి భారతి భాస్కర్ నాయుడు, వనమ్మ, గాదిలింగ పంచాయతీ కార్యదర్శులు లోకేష్ , రవి, శివన్న, కుళాయినాయుడు, ఫక్రుద్దీన్‌లు పాల్గొన్నారు.

నూతన ఎస్సై గా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-చిలమత్తూరు: నూతన ఎస్సైగా బుధవారం ఎస్సై మునీర్ అహ్మద్ బాధ్యతలు స్వీకరించారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు జూదం మట్కా ఇలాంటివి నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై తెలిపారు. గ్రామాలలో శాంతి పద్ధతులే ముఖ్యమన్నారు. ఎలాంటి అల్లర్లు చేయకూడదన్నారు. ఎవరైనా అల్లర్లు చేస్తే తాటతీస్తానన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని గుట్టూరు గ్రామము నందు బుధవారం మాజీమంత్రి మాలగుండ్ల శంకర్ నారాయణ వారి స్వగృహానికి వెళ్లి ఇటీవలే స్వర్గస్తులైన జడ్పీటిసి శ్రీరాములు, వారిభార్య సర్పంచ్ నాగరత్నమ్మను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని తెలుపుతూ, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. శ్రీరాములు పార్టీకి ఎనలేని కృషి చేశారు. అయన సేవలు గుర్తు చేసుకున్నారు. నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వయనాడ్ వరద బాధితులకు విరాళాల సేకరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పటణంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వయనాడు వరద బాధితుల సహాయార్థం విరాళాలను సేకరించడం జరిగింది. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కామ్రేడ్ హరి, కామ్రేడ్ రమేష్ ,కామ్రేడ్ బాబావాలి సిఐటియు నాయకులు మహబూబ్ బాషా, రాజు రావు ,ఆటో బాబా తదితరులు పాల్గొన్నారు.

గుజిరి వ్యాపారి మృతి

విశాలాంధ్ర-కూడేరు : పీర్ల చావడి ఆవరణలో దోనుకు చెందిన గుజిరి వ్యాపారం చేసుకునే భాస్కర్ మరణించినట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటనస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని ఫోన్ ద్వారా పోలీసులు మృతుని సమాచారం తెలుసుకొని, గుజిరి వ్యాపారం చేస్తూ గ్రామాల్లో పర్యటిస్తుంటాడని, ప్రస్తుతం అనంతలో ఉన్నట్లు మృతుని కుమార్తెలకు ఫోన్ చేసి సమాచారం పోలీసుసుఇన్నారు.